క్లుప్తంగా

టిడ్కో ఇళ్ల పట్టాల అందజేత



లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న కౌన్సిలర్ వెంకటేశ్వరరావు, సత్యం

అమలాపురం టౌన్: బోడసకుర్రు టిడ్కో ఇళ్ల పట్టాలను స్థానిక ఆరో వార్డు సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు మున్సిపల్ కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం శనివారం అందజేశారు. స్థానిక వార్డు సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల ద్వారా సొంత గూడు కల నెరవేరిన లబ్ధిదారులను అభినందించారు.

మత్తు పదార్థాలు వాడొద్దు

అమలాపురం టౌన్: గంజాయి, కొకైన్, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఈబీ సీఐ వేగేశ్న శివరామరాజు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఎస్ఈబీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మాదకద్రవ్య రహిత ఆంధ్ర ప్రదేశ్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాలకు యువత బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులెవరైనా డ్రగ్స్ అమ్మినా.. తీసుకుంటున్నా టోల్ ఫ్రీ నెంబర్ 14500 కాల్ చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదస్సులో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేవీఆర్ఎన్ నరసింహరావు, ప్రిన్సిపాల్ కె.మనోహర్, ఈవో కరాటం ప్రవీణ్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని దర్శించిన రామానుజ జీయర్‌స్వామి

అల్లవరం: అమలాపురం వాసవి కన్యకాపరమేశ్వరీ వైశ్య సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బెండమూర్లంకలో కొలువైయున్న శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరుని త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్‌స్వామి శనివారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో మోటమర్రి చిట్టిబాబు, బూరయ్య, వెదుళ్లపల్లి సుబ్రహ్మణ్యం, వంకాయల కాశి ఆయనతో ఉన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రభాకర్

అమలాపురం టౌన్: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండపేటకు చెందిన సీనియర్ పార్టీ నాయకుడు కామన ప్రభాకర్ నియమితులయ్యారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు వంటెద్దు బాబీ, రూరల్ మండల పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు, అయితాబత్తుల సుభాషిణి ఆయనకు అభినందనలు తెలిపారు.

అటు సమస్యలు.. ఇటు పరిష్కారాలు..

- గడపగడపకూ సాగుతున్న ఎమ్మెల్యే పొన్నాడ

ముమ్మిడివరం: గ్రామాలలో సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేస్తూ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ గడపగడపకూ పర్యటిస్తున్నారు. శనివారం క్రాపచింతలపూడిపాలెంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలకరిస్తూ వారికి అందిన లబ్ధిని అడిగి తెలుసుకుంటున్నారు. పేదలమైన తమకు సాయంచేస్తున్న ఈప్రభుత్వం కలకాలం ఉండాలని వారు ఆకాంక్షించారు.

రక్షిత నీటి పథకానికి భూమిపూజ

క్రాపచింతలపూడిపాలంలో జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా రూ.27.27 లక్షలతో నిర్మించే రక్షితనీటి పథకానికి ఎమ్మెల్యే పొన్నాడ భూమి పూజ చేసి, శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశి బాలమునికుమారి, ఎంపీపీ కోలా గంగాభవాని, జెడ్పీటీసీ కుడుపూడి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



రక్షిత నీటి పథకానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు

పింఛన్ల పంపిణీ

తాళ్లరేవు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాయుడు సునీత అధ్యక్షతన ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ శనివారం కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. మండలానికి మంజూరైన 440 కొత్త పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నేత కుడుపూడి శివన్నారాయణ, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాదా గోవిందకుమార్, రాయుడు గంగాధర్, వైస్ ఎంపీపీలు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి లలిత, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు టేకిళపూడి నాగేశ్వరరావు, తాళ్లరేవు సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీదేవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల నైపుణ్యం వృద్ధి

- ఎంపీ చింతా అనురాధ
- నేడు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ సిద్ధార్థ్ రెడ్డి రాక

అమలాపురం రూరల్: క్రీడలు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీస్తాయని ఎంపీ చింతా అనురాధ అన్నారు. కిమ్స్ క్రీడా ప్రాంగాణంలో ఓఎన్జీసీ, ఇమ్మాన్యుయల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి అనురాధ ప్రీమియర్ లీగ్ పోటీల సెమీ ఫైనల్‌ను శనివారం ఆమె తిలకించారు. కొద్దిసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎంపీతోపాటు ఏపీ అగ్రిమిషన్ సభ్యులు జున్నూరి రామారావు(బాబీ) తదితరులు పాల్గొన్నారు. ఆదివారం జరిగే ముగింపు వేడుకలకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.



క్రీడాకారులతో క్రికెట్ ఆడుతున్న ఎంపీ చింతా అనురాధ

సీఎంపై పూర్తి గౌరవం: ఎమ్మెల్యే అశోక్



యానాంలో మోహరించిన పోలీసులు

యానాం: సీఎం రంగసామి అంటే తనకు పూర్తి గౌరవం ఉందని, ఐదు సార్లు సీఎం పదవి చేపట్టిన నేతగా ఆయనను అభిమానిస్తానని, అలాంటప్పుడు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు ఎందుకు చేస్తానని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ ప్రశ్నించారు. శనివారం ఆయన దీక్షాశిబిరంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి తన ప్రత్యర్థిగా పోటీ చేసినప్పటికీ ఆయనపై ఒక్క విమర్శా చేయలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తే పూల బాటలో నడిపిస్తామని, పరిష్కరించకపోతే ప్రజలు తిప్పికొడతారు అన్నానని ఆ వ్యాఖ్యలను వ్యతిరేకంగా తీసుకుంటే దానికి పూర్తి బాధ్యతను వహిస్తానని స్పష్టం చేశారు.

బంద్ విజయవంతం

ప్రజా డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆమరణ నిరాహారదీక్ష చే స్తున్న ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు మద్దతుగా యానాం వర్తకుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. దుకాణాలు, పెట్రోల్ బంకుల మూసివేతతో రహదారులు బోసిపోయాయి. ఎమ్మెల్యే అశోక్ లేవనెత్తిన అంశాలపై పుదుచ్చేరి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వర్తకులు కోరారు.

సీఎం రాకపై ఆసక్తి..

ఎమ్మెల్యే అశోక్ ఆమరణ దీక్ష నేపథ్యంలో ప్రజా ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆదివారం రానున్న సీఎం రంగసామి ఎమ్మెల్యేను పలకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం

- మంత్రి పినిపే విశ్వరూప్
- బెండమూర్లంకలో గడపగడపకూ

అల్లవరం: చేతి వృత్తుల కుటుంబాలకు యేటా ఆర్థిక భరోసా కలిస్తున్నామని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మండల నోడల్ అధికారి, ఎంపీడీఓ జి.సరోవరరావు ఆధ్వర్యంలో బెండమూర్లంక పంచాయతీ పరిధిలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం పని తీరు ఎలా ఉందని మహిళలను ఆరా తీశారు. మంత్రితో పాటుగా ఆయన కుమారుడు పినిపే శ్రీకాంత్ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఆశీర్వదించి ఆదరించి మళ్లీ సీఎంని చేయాలని మంత్రి కోరారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, ముత్యాల వెంకటరామకృష్ణ, సర్పంచ్‌లు బర్రే సీతారత్నం, రాకాపు విజయలక్ష్మి, ఎంపీటీసీ గుబ్బల రంగనాథస్వామి, సొసైటీ అధ్యక్షులు గుర్రం బాబులు, మండల అధ్యక్షుడు కొనుకు బాపూజీ, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరమట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని మహిళకు చూపుతున్న మంత్రి విశ్వరూప్

పక్షుల పరిరక్షణపై అటవీ సిబ్బందికి శిక్షణ

తాళ్లరేవు: పక్షుల పరిరక్షణ, వలస పక్షుల సంరక్షణ, లెక్కింపు తదితర అంశాలపై అటవీ శాఖ సిబ్బందికి కోరంగి ఫారెస్ట్ కాంప్లెక్స్‌లోని బయో డైవర్సిటీ సెంటర్లో బీఎన్‌హెచ్ఎస్ (బాంబే నాచురల్ హిస్టరీ సొసైటీ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ శనివారంతో ముగిసింది. వివిధ ప్రాంతాలకు చెందిన అటవీ సిబ్బంది హాజరయ్యారు. చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐ.శర్వానన్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఐకేవీ రాజు, ఐబీసీఎన్ స్టేట్ కో ఆర్డినేటర్ మృత్యుంజయరావు, బీఎన్‌హెచ్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ సత్యసెల్వం, సైంటిస్ట్ శివకుమార్ తదితరులు హాజరై కార్యాచరణ ప్రణాళికను ఆవిష్కరించారు. బయాలజిస్ట్ మహేష్, డీడీ సత్యసెల్వం పక్షుల పరిరక్షణపై అవగాహన కల్పించారు.

సమతుల ఆహారంతో రక్తహీనత దూరం

తాళ్లరేవు: మహిళలు ప్రొటీన్లు, విటమిన్లు కలిగిన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతకు దూరంగా ఉండవచ్చని హెల్త్ ఎడ్యుకేటర్ పీయూ సీతా మహాలక్ష్మి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో రక్తహీనతపై వైద్య, ఆరోగ్య సిబ్బంది, యానిమేటర్లు, ఆశావర్కర్లకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి నున్న శంకరనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయానికి స్టీలు బల్లల సమర్పణ

తాళ్లరేవు: కోరంగి పంచాయతీ పాతకోరంగిలోని బాలాత్రిపుర సుందరీ సమేత కురంగేశ్వర ఆలయానికి దాతలు స్టీలు బల్లలు సమర్పించారు. హైద్రాబాద్ కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన బండారు వెంకట రెడ్డినాయుడు, పద్మ సరోజ దంపతులు రూ.10 వేలు విలువైన 5 స్టీలు బల్లలను బహూకరించినట్లు ఆలయ అర్చకులు కెఆర్‌కె సాయి ప్రసాద్ తెలిపారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ఐ.పోలవరం: యూటీఎఫ్ మండల శాఖ మహాసభ వార్షిక సమావేశం శనివారం ఎంపీపీఎస్ వడ్డిచెరువు వద్ద అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత కమిటీ ఫలవంతమైన రీతిలో పనిచేసిందని నూతన కమిటీ మరింత పటిమతో పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జి.సూర్య చంద్రరావు, గౌరవ అధ్యక్షుడిగా అప్పారి వెంకటేశ్వరావు, సహాయ అధ్యక్షులుగా యూవీ విజయ లక్ష్మి, పి.ఏడుకొండలు, కోశాధికారిగా పి.శ్రీనివాసరావు, కార్యదర్శులుగా ఆరుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జ్యోతి, జిల్లా కార్యదర్శులు టి.దుర్గా ప్రసాద్, మురుగేశ్వరావు, పెన్నాడ శ్రీనివాసరావు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

అలరించిన ప్రజా ఉత్సవాలు

యానాం: పుదుచ్చేరి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలయోగిస్టేడియంలో జరుగుతున్న యానాం ప్రజా ఉత్సవాలు రెండో రోజు శనివారం ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా కోల్‌కతా బృందం ప్రత్యేక వెస్టర్న్ డ్యాన్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పల్సర్ బైక్ కండక్టర్ రూన్సీ, రమేష్ వైజాగ్ టీమ్, మిమిక్రీలు అలరించాయి.



ఆహూతులను అలరించిన రూన్సీ డ్యాన్స్

ఘనంగా బ్రెయిలీ జయంతి



అంధుల పాఠశాలకు నిత్యావసరాలు అందజేస్తున్న మహిళా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

అమలాపురం టౌన్: స్థానిక లూయీ అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతిని మహిళా వాకర్స్ క్లబ్ శనివారం నిర్వహించింది. క్లబ్ అధ్యక్షురాలు పుత్సా రాజేశ్వరి బ్రెయిలీకి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు నిత్యావసరాలు అందజేశారు. క్లబ్ ఉపాధ్యక్షురాలు భమిడిపాటి పద్మావతి, కార్యదర్శి వై.అనంతలక్ష్మి పాల్గొన్నారు.

పందెం బరులలో ఫ్లెక్సీల ఏర్పాటు



చెయ్యేరులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న అధికారులు

కాట్రేనికోన: కోడి పందేలు నిర్వహించే బరులలో శనివారం రెవెన్యూ, పోలీసు అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మండలంలో చెయ్యేరు, పల్లంకుర్రు, గెద్దనపల్లి, దొంతికుర్రు, కందికుప్ప, కాట్రేనికోన, నడవపల్లి, మొక్కల తిప్ప, బలుసుతిప్ప, పల్లంలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన సందర్భంగా తహసీల్దార్ బీఎం రావు, ఎస్సై టి.శ్రీనివాస్ మాట్లాడారు. కోడిపందాలకు అనుమతులు లేవని, పందేలు కాసే 11 మందిని బైండోవర్ చేసినట్టు తెలిపారు.

సుస్థిర అభివృద్ధే లక్ష్యం

కాట్రేనికోన: సుస్థిర అభివృద్ధి లక్ష్యం సాధనపై సంబంధిత అధికారులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.కామేశ్వరరావు అధ్యక్షతన సీపీఓ పి.వెంకటేశ్వర్లు వివిధ అంశాలపై సమీక్షించారు. డివిజనల్ ఉప గణాంకాధికారి ప్రభుదాసు, పీవీవీ ప్రకాష్, ఎఎన్ఎంలు, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

యువశక్తి పోస్టర్ల విడుదల

అమలాపురం టౌన్: జనసేన పార్టీ యువత సమస్యలపై ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరిట నిర్వహిస్తున్న బహిరంగ సభ వాల్ పోస్టర్లను నియోజకర్గ పార్టీ నాయకులు శనివారం విడుదల చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల నాగ సతీష్, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.